శ్రీ చంద్రమౌళీశ్వర శతకము

డి L No. ౫౦౯

13470

పీఠికం.

శ్లో॥ శ్రీపుష్పగిరి పీఠస్థః, శంకరాచార్య వేషధృత్।
శ్రీకరశ్చంద్రమౌళీశో। దీయాదా చంద్రతారకమ్॥

మహాశయులారా!

ఈ శతకమును రచింప సాహసించినది మొదలు పూర్తి చేయఁగలనా యను భీతిగల్గెనుకాని, శ్రీమజ్జగద్గురు పుష్పగిరి చంద్రమౌళీశ్వర స్వామివారి యనుగ్రహ విశేషమున, 100 పద్యములను రచించి, బ్ర॥ జంధ్యాల సుబ్రహ్మణ్యశాస్త్రిగారికి, నాపద్యములనుజూపింప, వారత్యాదరణతో, నాయందుఁ బుత్రప్రేమగల్గి పద్యముల యందలి గుణదోషముల వివరించి, సవరించిరి. ఇద్దాని నచ్చుగూర్పింపఁ గుతూహలమేర్పడెనుగాని, ధనములేమిం జేసి. ఈ భారమును శ్రీ చంద్రమౌళీశ్వరుని యందేయుంచి శ్రీ వారు రెంటపాళ్ల అగ్రహారములో మకాంచేసి యుండగా ఒకనాఁడు శ్రీ వారి సన్నిధికేగి, శతకము రచించితి, నచ్చుకూర్పింప శ్రీ వారనుగ్రహింపవలె నని ప్రార్థింప మఱు క్షణమున యచ్చొత్తించుటకగు మూల్యము నొసంగిరి. శ్రీ వారి యనుగ్రహ విశేషమున, నేను నేర్చినకవితను నేఁటికి సార్థకపఱచుకొంటిఁగదా? యని మనంబున సంతసింపుచు. ఈ శతకమును శ్రీమత్పుష్పగిరి జగద్గురు శంకరాచార్య స్వామివారికిఁ గృతినొసంగి, ఈ పీఠములో స్వామివారి సన్నిధిని ఈ ˘ ఽకము నర్పణచేయుచున్నాఁడ.

శ్రీగురుచరణారవిందాభ్యాం నమః. హరిః ఓం. ఓం.

ఇట్లు,
గ్రంథకర్త
"కావ్య విశారద"
శంకరమంచి రామకృష్ణ శర్మ.

శ్రీమత్పుష్పగిరి

చంద్రమౌళీశ్వరశతకము

శా॥ శ్రీరాజిల్ల సమస్త చేతనులకున్ ♦ స్వీయ ప్రసన్నాననో
దారత్వంబెలరంగఁ జూచుచు విమలత ♦ త్త్వార్థంబు బోధించు నా
చారంబంచుఁ దలంచి పుష్పగిరి వా ♦ సంబుండి వెల్గొందు నోం
కారాకార! నమస్కరించెద శుభాం ♦ గా! చంద్రమౌళీశ్వరా॥ 1

మ॥ సరసామోద విచిత్రకల్పనలతో ♦ సత్కావ్యరాజిన్ గవి
శ్వరు లెందఱు రచించియుండుటను సం ♦ భావించి పల్మారు న
న్వా పుణ్యంబిలవారిదే యనుచు స ♦ ద్భక్తిన్ రచింతున్ శ్రితా
దసీపై శతకంబు శక్తిమెయి దా ♦ తా! చంద్ర॥ మౌ॥ 2

మ॥ ఘన సాహిత్యమునున్న; వృద్ధజన సాం ♦ గత్యంబు పూజ్యంబు; సా
ధనసంపత్తి ఫలశక్తి; తెల్వినహి; శ్ర ♦ ద్ధాభక్తి శౌర్యంబు; యు
క్తి నియుక్తాంశులు బండిగల్లు; లయినన్ ♦ గీర్తించు మహాత్ముఁడేఁ గా
దసఁగాఁ బోక యశంబుఁ గూర్పు మఘనా ♦ శా! చంద్ర॥ 3

మ॥ అరయన్ నా కవితాకుమారి తగుమో ♦ హంబేర్పడన్ జేయు సుం
దరియా? గాదు. విచిత్రనూతన చమ ♦ త్కారంబులం జూపు నే
ర్పరియా? కా, దెటులొద్దఁ జేర్తు నని లో ♦ పం బెంచఁగాఁ బోకు మం
దరునుగ్నాంతలు జాణలౌదు రె మహా ♦ త్మా! చంద్ర మౌ॥

మ॥ శిరమందెక్కను నొక్కపద్మముఖి గా ♦ జేసెన్ శరీరంబు నం
దటి భాగంబు నొక్కకాంత యిపుడీ ♦ యబ్జాక్షి కేమిత్తువో
చరయన్ భోగము చెప్పకోర్కుల పృథా ♦ యాచింపదీకన్య నీ
చరణాబ్జంబులఁ గొల్చి తృప్తిఁగను నీ ♦ శా! చంద్ర మౌ॥ 5

శా॥ మీ కారుణ్యము [illegible] కాలమున నన్నే ♦ మీ? మిత్రుఁడే శత్రుఁడో
మీ [illegible] తి పాంథుపై ♦ న్మిత్రుఁడో, కేకయో
కాకంబో, సువకం [illegible] ♦ గంధేభమే దోమయో,
శ్రీకారుణ్య కటాక్ష దివ్య [illegible] ♦ శీ! చంద్ర॥ 6

మ॥ అసు [illegible] మదో [illegible] ♦ ధానేశ నిత్యుండవై
వసుధన్ దేరుగ, వా [illegible] ♦ శ్వేశేశుగాఁ జేసి యా
ల్ల సువర్ణోద్భవరంబు [illegible] ♦ లందాల్పుఁగా నీవు! నా
కసదే నీకు ప్రశస్తిఁ బాటుటకు భ ♦ ర్గా! చంద్ర॥ 7

మ॥ తొలిజన్మార్జిత పుణ్యపాపములఁ బ్రా ♦ [illegible] నాపగల్
తొలఁగింపంగను శక్యమే [illegible] ♦ [illegible]
థల నిక్క [illegible] శుభ [illegible] ♦ పాదద్వం [illegible] తవా
కలనన్ గాంచు [illegible] ♦ షా! చంద్ర॥ 8

మ॥ తనువుల్ [illegible] చు నెంచుచుఁ గళ ♦ త్ర భ్రాతృ పుత్రాది బం
ధనముల్ [illegible] చు భ్రాంతిబడి ని ♦ త్యంబున్ కుణా జేసి నీ
[illegible] సేయక వృథా ♦ కార్యంబులన్ జేయు దు
ర్జనులన్ [illegible] భారముగు నీ ♦ గా! చంద్ర॥ 9

మ॥ నిరతంబున్ సుఖ [illegible] గోరెదరుగా ♦ సీ స్వప్నమం దైన నె
వ్వరు [illegible] ♦ ప్రారబ్ధ కర్మాను జా
త [illegible] ♦ [illegible] బూనియున్నట్టి చో
దరమా? మాటిచనంగ నెవ్వడటి ♦ తన్ చంద్ర॥ 10

శా॥ అంతన్ నిండి వెలుంగు మూర్తి వగు నీ ♦ వాచంద మమ్మాహూర్పుచున్
వింతై తోచెడు పెక్కువేసములు నీ ♦ వే వేతు వాక్కాకక్కచో
జింతింపంగ మహాద్భుతంబగును నీ ♦ సిద్ధాంత మిప్పట్టి ని
భ్రాంతిన్ బొందగ జేయుచుండెగద, దే ♦ వా! చంద్ర॥ 11

మ॥ క్షమ జూపించెడు భంగి గప్పడుచు నా ♦ శాపాశ సంకీర్ణ బం
ధము చే గట్టెద, వంత మాత్రమునకే ♦ తన్మిబ్బులై మానవుల్
భ్రమల న్జిక్కుచు వ్యర్థులయ్యెదరు దూ ♦ రం బెంచగా బోకనీ
కర్మము మేపాటిదో దోచకుండెగద; శ్రీ ♦ రా! చంద్ర॥ 12

శా॥ బోళాశంకరుడంచు భక్తతతి సం ♦ బోధించుటన్ జేసి నా
మేలీ వొందెదనంచు నమ్మితిని నా ♦ మీ? నేటికిరీతిగా
వేళాకోళము సేయుటే తెలుగ సం ♦ వేకార్యముంబూన నా
కేలాగబ్బును? చిత్తశుద్ధి "హితమె ♦ ద్" చంద్ర॥ 13

మ॥ విపరీతంబుగ గల్గజేసి తృటిలో ♦ వేవేలు దుర్వాంఛలన్
గృపజెడ నా నరక పంథ జూపుపుగదా ♦ కేల్మోడ్చి సర్వే దానికే
యుపమల్ దోచవు నాకు ముందుగతి ఎ ♦ ట్లో చెప్పగా లేదు నా
చపలత్వంబెటు తగ్గునో దెలుపు మీ ♦ శా! చంద్ర॥ 14

మ॥ తలపైనుంచుచు మోయ నానిదగు మి ♦ థ్యారూప సంసారముం
దలపున్ బూనవు దా నిడించగల సం ♦ ధానంబు రూపింప నీ
తలపేమో దెలియంగ రాదు, వ్యతిరే ♦ కంబైన స్నేహంబుతో
గలతన్ బెట్టుట మేలె, భక్తజన ర ♦ క్షా! చంద్ర॥ 15

మ॥ సిరయెట్లో సమకూరుచుండిన సుదా ♦ సీనత్వముం జెందుచా
సిరి చేకూరెను దారి బోమటచి లో ♦ సిగ్గేమి లేకుండ దు
ర్భర గర్వంబున మిన్ను జూచెదరు పా ♦ త్రాపాత్రత నెడి లో
భరతిన్ జిక్కి సిరుల్ తిరంబనుచు దే ♦ వా! చంద్ర॥ 16

మ॥ ఘన కార్యాచరణాభిలాషులయి, భి ♦ క్షాందేహి యంచాశలోఁ
జని, చేసాఁచిన వారి యోగ్యతల నెం ♦ చన్ బోక, సన్మార్గదా
ఘునిఁ జేసిరిఁగాను కొంచి, పలు పా ♦ కల్ బోవఁగా నుంకురా
ధనగర్వంబునఁ గన్నుఁగానక, నసం ♦ తా! చంద్ర॥ 17

మ॥ ధనధాన్యంబులఁ గల్గి యుండియును, వి ♦ ద్యాధిక్యతన్ గాంచియున్
ఘనశౌర్యంబునఁ జేతఁ గాంచియును, ప ♦ జ్ఞాప్రౌఢిమన్ గాంచియున్
తనయాధిక్యతఁ గల్గి యుండియుఁ గదా ♦ తప్పిబ్బులై పాటిపా
రినిఁ బాటింపఁ జూడరెంత దు ... ♦ ... ! చంద్ర॥ 18

మ॥ భువి నెల్లో లభియింపఁ జెల్లు ... ♦ పూర్ణాధికారంబు, స
ధనమైనట్టుల, వారి శక్తి ... ♦ ... పుచున్ మించి తా
మవివేకంబున పాటివారలకు, నా ♦ యాసంబుఁ గల్గించు మా
నవకోటిన్ బరికింప, వింతయగు, న ♦ న్నా! చంద్ర॥ 19

మ॥ తలఁపన్ దాఁటిని నెక్కువాని తలపైఁ ♦ దన్నన్ సమగ్రం ...
డిలపైనుండెడి వా ... మూర్ఖునిను, నెం ♦ ... విచారింపకే
తలకుల్ మించెడు ... మున మా ♦ త్సర్యంబు చేమాత్ర తన్
మెలఁగన్ జూచెడు ... కేమిగతి; ... ♦ మీ! చంద్ర॥ 20

మ॥ తలఁకుం జాలక నీ ... మహిమలన్ ♦ ధ్యానింప కే వేళలన్
వెలిగా నుండెడు ... బాధములు, భా ♦ పింపక్ శుభోపేత వృ
ద్ధులు ... గాంచెదరుగా ♦ ... భీష్మాధిక
జ్వలనో ... ఘోరాం ... రకము దే ♦ వా! చంద్ర॥ 21

మ॥ క్షణమైనన్ భవదీయ ... ను స్మరిం ♦ చన్ లేని పాపాత్ములన్
గనకుండన్ ... ♦ ... వేయుగాథావళిన్
వినకుండన్ ... ♦ వీక్షింపకే త్వత్పదా
ర్చనఁ గావించెడు ... ♦ శ! చంద్ర॥ 22

శా॥ ఏరూపంబు విశేష సౌఖ్యకరమో? ♦ యెద్దానికంటెన్ శుభం
బౌ రూపాకృతి లేదో? యేది సతతో ♦ ద్యత్సద్గుణోదారమో?
యేరూపున్ గనఁగా, మునుల్ దలఁతురో? ♦ యిష్టార్థముల్ దీఱ నా
కారూపంబును జూపుమా? దయ, నుమే ♦ శా! చంద్ర॥ 23

శా॥ ఆరాధ్యుండవు; పుణ్యశీలుఁడవు ని ♦ త్యానంద నిష్కాము ని
ర్వైరాగ్యాయత్తుఁడ, వాదిమూర్తి వగుటన్ ♦ బల్మారు సద్భక్తి ని
న్నారాధింపుచునుండఁ గ్రూరమతి నా ♦ కాధారమున్ జూపుచున్
జేరన్ దీయవదేల? ఇంత చలమా? ♦ శ్రీ చంద్ర॥ 24

మ॥ తెలివుల్ పూచి ఫలించి, కాలగతి వ్య ♦ ర్థంబై ధరన్ గూలు, న
ల్లరయుంగాఁ దనువెల్ల భాగ్యముల న ♦ వ్యానందమున్ జెందుచు
న్న; రహిన్ బాయుఁదకాలునన్, సుఖములె ♦ న్నంబోక, నాకట్టి యు
స్థిర దేహంబు, తెరంగు దారిఁ జెపుమా? శ్రీ చంద్ర॥ 25

మ॥ నరభక్తాఘభుజంగ గారుడము, వి ♦ శ్వస్తుత్యమున్, సర్వసం
భరితామోద హితప్రచార నిజ సౌ ♦ భాగ్యప్రపూర్ణంబు శ్రీ
గిరికన్యా హృదయాబ్జరంజనము, సా ♦ క్షీభూత నిర్మోహ సుం
దరమౌ రూపము నే భజించెదను దా ♦ తా! చంద్ర॥ 26

మ॥ ఘనకామాంధతఁ బాపు నంజనము, మో ♦ క్షజ్ఞానసంసిద్ధ పా
వన కైవల్య సుసాధనంబు బహుపా ♦ పవ్రాత బాహుళ్య సం
జనితోగ్రజ్వలనాతిభక్షిత జగ ♦ త్సంజీవనైకౌషధం
బన "పంచాక్షరి" నామకౌషధము సు ♦ మ్మా! చంద్ర॥ 27

మ॥ కన లోతింతనరాని గాథమగుచున్ ♦ గాన్పించు సంసార వా
ర్ధిని నిర్భీతిగఁ దాటనెంచి, కడకున్ ♦ ధీరత్వమున్ బాసి నాఁ
డను; పాపాత్ముఁడనంచుఁ గ్రోధమున వీ ♦ డంబోక నాకున్న యా
ర్తిని బాపంగను మ్రొక్కుచుంటిని గప ♦ ర్దీ! చంద్ర॥ 28

శా॥ వైరంబేటికటంటి, హెచ్చుఫలముల్ ♦ వాంఛింపలేదంటి, నా
నేరంబుల్ భరియించుమంటి, నెపుడున్ ♦ నీవాడనేనంటి, స
త్కారుణ్యంబునుబూనుమంటి; హితముల్ ♦ గావింపరమ్మంటి; నా
ధారంబీవె యటంటిఁ, బ్రోచుట కనం ♦ తా! చంద్ర॥ 29

శా॥ అమ్మాయంచును బిల్చుపుత్రిలు విడే ♦ హప్రాప్తియున్ జెందఁగా
నమ్మాయంచును బిల్వ, దత్తునిగ, న ♦ న్నత్యంతమున్ బెంప, నే
నమ్మాయంచును బిల్వలేదెపుడు నా ♦ నాత్మ్యండనుంగాన; నా
కమ్మా యంచును బిల్వ నాకెవుడము; దా ♦ తా! చంద్ర॥ 30

శా॥ చాలంగా భజియింతుమే మెపుడు, నీ ♦ చారిత్రముల్ సర్వదా
నాలింపంగను గోరుచుంటిని, మదీ ♦ యసార్థనల్, కోటనో
పాలాభిఖ్య తనూజ, "వేంకటవరాం ♦ బన్," పత్నిగాఁగొంటి; నే
బాలింపన్ దగు, మమ్ము నిర్వ్యరను, దే ♦ వా! చంద్ర॥ 31

మ॥ హర! శంభో! శివ! పార్వతీశ! గిరిశా ♦ నా! యంచుఁ దామర్థులై
దరికిన్ జేరఁదలంచు భక్తులిదు బా ♦ ధల్ తప్పకో నెంచి; దు
ర్భర భూతాఢ్య! శ్మశానవాటికల జే ♦ రంజూతు వేగాని నీ
వరయుంజాలవు, వారు వెంటఁబడుటా ♦ ర్యా! చంద్ర॥ 32

మ॥ ధర సృష్టింప నొకండు బెంపనొక డం ♦ తం జంప వేఱొక్కఁడౌ
నరణిన్ వింటినిగాని నిర్మలమతిన్ ♦ సత్యంబుదర్శింప, నే
ర్పరివై సర్వము నామభేదముల జ ♦ ర్పంజూచు సిద్ధాంత మే
నెఱుఁగంగల్గితి నిప్డు చింతయుగు నా ♦ మీ! చంద్ర॥ 33

మ॥ ధరపైనొక్కని భోగభాగ్యయుతుఁగా ♦ దౌర్భాగ్యుఁగా నొక్కనిన్
మఱి సన్మార్గునిగాఁగ నొక్కరుని దు ♦ ర్మార్గుండుగా నొక్కనిన్
బోరి పుట్టింపఁగనేల, తండ్రికి సమా ♦ నుల్ గాదొకో బిడ్డలం
దఱు; నీవర్తన, పక్షపాతమనఁబో ♦ దా! చంద్ర॥ 34

మ॥ తిరుగన్ బోర్లగ వేదముల్ జదివినన్ ♦ దేశాధి దేశంబులే
సరివిన్ దాన మొసంగినన్ శతసహ ♦ స్రంబుల్ మఖంబుల్ మనో
ధరితంబౌనటు లాచరించినను నీ ♦ ప్రాపందఁ గా లేనిచో
స్థిర సంసిద్ధిని బొందనేరఁడుగదా; ♦ శ్రీ చంద్ర॥ 35

మ॥ మఱవన్ బోక యహింసయే పరమ ధ ♦ ర్మంబంచు జీవాళి కె
వ్వరికే హింసయొనర్పఁబోక హితమొ ♦ ప్పన్ మేలుగావించుచున్
దిరుగన్ నేర్చినవాఁడె ముక్తిపరుఁడు ♦ ద్దేశించి వేఱొండు సం
సరణంబుల్ సలుపంగ నేల భవభం ♦ గా! చంద్ర॥ 36

శా॥ ఆఁగన్ నేర్చిన మృత్యువెవ్వరికి ను ♦ ద్యాంతంబులందుండినన్
దాఁగన్ నేర్చిన పాపకృత్యములు గు ♦ ప్తంబౌనటుల్ సల్పినన్
పాగన్ నేర్చిన పాపకర్మకుల వా ♦ చా డంబరంబుల్ సదా
రాగద్వేష వివర్జితా! ప్రణవమా ♦ ర్గా! చంద్ర॥ 37

శా॥ దక్షుండింపుగ యాగముల్ సలుపుచున్ ♦ దాక్షాయణిన్ బిల్వకే
కక్షంబూనఁగ నామె ప్రేమమెయి నేఁ ♦ గన్, వాఁడు దూఱంగఁ బ్ర
త్యక్షంబందున వాని కుత్తుకను గో ♦ యన్ ఘోరమౌ, వీరభ
ద్రా! త్వదాకృతిఁ దాల్చి హాల్చితివిగా ♦ దా! చంద్ర॥ 38

శా॥ ఆదిన్ సృష్టికిఁ గారణుండెవఁడు బ్ర ♦ హ్మాదస్థ లోకంబులన్
వేదాంగంబుల వేదమూలముల, నే ♦ వేద్యుండు గల్పించె, నా
పై దేదీప్యత వెల్గునెద్ది? ధరకే ♦ ప్రాజ్ఞుండు మూలంబొ యా
యాథార్థ్యంబగు, మూర్తి నీవెగద! యా ♦ ర్యా! చంద్ర॥ 39

శా॥ ఓ రాజీవదళాయతాక్ష! వరదా! ♦ యో నిర్వికారప్రభో
యో రాజన్మణిభూషితాంఘ్రియుగళా, ♦ యో దీనమందార, యో
శ్రీరామప్రియనామ సారగుణ, యో ♦ శృంగార గానప్రియా
గౌరీనాయకయంచుఁ బిల్చెద శుభాం ♦ గా! చంద్ర॥ 40

మ॥ శివ! శంభో! గిరిజాపతీ! శుభద! దా ♦ క్షిణ్యైక భావాన్వితా!
భవ! గంగాధర! శూలపాణి! హర! సౌ ♦ భాగ్యప్రదా! శంకరా!
ధవళాంగా! భవదంఘ్రులన్ గొలుతు నీ ♦ దాసానుదాసుండ నా
భవబాధంబులఁ ద్రెంపుమా త్వరగ, దే ♦ వా! చంద్ర॥ 41

మ॥ అల నీ నీలగళంబు సర్వవరహా ♦ రాంచన్మహాదక్షము
జ్జ్వల వైశ్వానర ఘోరహేతిచయ రా ♦ జన్నేత్రమున్ జూచి భీ
తిల; సంసార దవానలప్రథిత దీ ♦ ప్తిం జూచి భీతిల్లెదన్
గలఁతన్ బెట్టక నా భయంబుడుపు వే ♦ గన్ చంద్ర॥ 42

మ॥ పరగన్ బార్థునిపై; శశాంకునిపయిన్, ♦ భల్లాణుపైఁ గిలిపై
సిరియాల్ భూపతిపై; నుమా జనకుపై ♦ శ్రీ గౌరిపై గంగపైఁ
బరమానందములొడఁ జూపిన దయా ♦ భావంబులోఁ గొంత పా
మరుఁడన్ నాపయిఁ జూప వేఁడెద మహా ♦ త్మా! చంద్ర॥ 43

మ॥ పడియుండన్ బెనుకొండగాక యొకకొం ♦ ప; నీకిలన్ లేదుగా
మెడకున్ దాల్పఁగఁ బాముగాక మరి సొ ♦ మ్మేలేద; యుత్సాహివై
గమనన్ ఘోర శ్మశానవాటికయె ద ♦ క్కన్ భూములే లేవ; యె
క్కడి యానందము నీకు నిల్లు దిరుగం ♦ గా! చంద్ర॥ 44

మ॥ క్రిమతుల్ దుర్మతముల్, విశేషముగ లో ♦ కంబందు వ్యాపించి స
త్క్రమమద్వైత మతప్రచార మిల ద ♦ గ్గన్ శంకరాచార్య వే
షముతో ధాత్రినిబుట్టి షణ్మతములన్ ♦ శాసించి యామీద భ
గ్న మతోద్ధారణ సేయలేద భవభం ♦ గా! చంద్ర॥ 45

మ॥ సిరులిమ్మంటిన భూమినాయకునిగా ♦ జేయంగ రమ్మంటినా
శరులంగోరితినా; హయంబులను వే ♦ గం దెచ్చి యిమ్మంటినా
సరసాగ్రేసర; యేల యోచనలు యే ♦ చందంబుగానైన నీ
చరణాబ్జంబులఁ జేర్చు చాలును గిరీ ♦ శా! చంద్ర॥ 46

శా॥ ఔరా! నీదయ రాదుగా; సదయ ని ♦ న్స్మరించుచున్నాఁడగా
భారంబాయెన నన్నుఁ బ్రోచుటకు, నీ ♦ భక్తుండఁ గాకుంటినా
ఔరౌరా! దయఁజూడ నర్హుఁడను గా ♦ నా? ఈ పరాకేలరా
రారా; దీక్షత మానురా; శుభవిచా ♦ రా! చంద్ర॥ 47

మ॥ మరియాదన్ దలపోసినన్ దగిన స ♦ న్మానంబు లేదాయెఁగా
సరసత్వంబు దలంచినన్ గగుణ నీ ♦ సంబైన రాదాయెఁగా
పరువున్ జూచిన లాభముండదిక నా ♦ ప్రజ్ఞాధురీణత్వ మీ
వెఱుఁగంజాలుదువే వచింపఁ బనిలే ♦ దే; చంద్ర॥ 48

మ॥ అరకే పాటలఁ జింతకాయ లిల నొ ♦ ప్పైనన్ వడిన్ రాలునా
కఱకుంగత్తుల రాలదెబ్బలను గా ♦ కన్ నిన్ను నే భక్తి త
త్పరతన్ వేఁడిన లాభమేమియును నోఁ ♦ పన్ లేద యిప్పట్ల ని
ష్ఠురముల్ బల్కెద నేమిచేసినను దా ♦ సున్; చంద్ర॥ 49

మ॥ మరియాదన్ గనిపట్టి భక్తిమెయి నీ ♦ మంబొప్పఁ బూజించినన్
బరమానందముతోడ నీపదసే ♦ వల్ జేసినన్ నిత్యమున్
సరకుంజేయకయుండు నీవు కుటిలా ♦ చారంబు నే మెత్తునా
సరిగా మాచికినుంచియుండ దెప్పుడీ ♦ శా! చంద్ర॥ 50

శా॥ నే నాలింపనటంచు నెంచకు సుమీ ♦ నీగుట్టు నీమట్టు; నా
తో నాబింకములాడఁ జూచుటయు నం ♦ తున్ బొంతు లేకుండఁగా
గానీ మాతును నీవు గెల్చెదవా? గా ♦ కన్నేను నిన్గెల్తునో
కానన్ వచ్చు; నిమేషముందు భవభం ♦ గా! చంద్ర॥ 51

మ॥ తనువున్ వీడఁగఁ దండ్రి నుండగముచే ♦ దాక్షాయణీదేవి, నీ
వనురాగంబున నా సతీమణివి బా ♦ యన్ లేక జన్మాంతరం
బున నేనిన్; జతగూడు వాంఛను దపం ♦ బున్ జేయవే యట్లుగా
యని నీవెంచవు, లోకులందఱును నా ♦ ర్యా! చంద్ర॥ 52

మ॥ అనురాగంబునఁ బిల్చి పిల్లనిడి యా ♦ త్మానందమున్ గూర్చు ద
త్తుని సంబంధము నెంచకుండ నుది నీ ♦ సున్ బూని యవ్వానిఁ జం
పిన నీ మార్గముఁ జూడ ఘోరమగుఁ గా ♦ విశ్వాసరాహిత్య వం
చన చిత్తుండవి కెంతకైనఁ దగు దీ ♦ శా! చంద్ర॥ 53

మ॥ అరరే స్వల్పపుబుద్ధి కాసియెడ నీ ♦ వా వేశ్య పిన్చంటిలో
సరసంబొనను చుశ్ఛపించదవె? ఆ ♦ చంటీశ్వరాభిఖ్య నిం
పరయన్ దాల్చివె; యిట్టి పిచ్చితన మొం ♦ దైనన్ మునున్ వింటిమే
సరినీకయ్యది చెల్లెఁగాక జగదీ ♦ శా! చంద్ర॥ 54

మ॥ మును భస్మాసురుఁ డీవొసంగిన వరం ♦ బున్ దాఁ బరీక్షించు నా
హాను నీ చెంతకు వచ్చినప్పుడెటు లా ♦ హాకారముల్ బెట్టు చా
ర్తిని బర్వెత్తితొ; యెల్లనాకులకు స ♦ ల్లి యుండుసంచక్కటా
గసలేకుంటివిగా దె; యింతటి పరా ♦ కా! చంద్ర॥ 55

మ॥ అరయన్ ఘోరపిశాచ సంఘములె గా ♦ దా! వల్లకాటన్ సదా
దిరుగఁ జూచుట ఆ పిశాచముల కే ♦ దే మంచునా జాలి ని
చరితంబట్టిదె గాన జాలిపడు నా ♦ చారంబు సిక్కుండదం
చెఱుఁగన్ జాలక మోసపోతి ధరమా ♦ యెర్ చంద్ర॥ 56

మ॥ అరయన్ వేశ్యాక సాఖ్యమేల ఘనమో ♦ హాంధుండ నీవాటకున్
శిరమున్ దొక్కఁ సఖీలలామ నిడుమున్ ♦ సిగ్గుమిలేకుండఁగా
నటిదేహంబు మహోత్కటాంతకీడుకే ♦ యాదృశ్యమయ్యెన్ నిరం
తర మోహాంధుల నమ్మరాదనఁగ వా ♦ దా! చంద్ర॥ 57

మ॥ అకటా నీకుఁ గైనైన నాయెడను నె ♦ య్యంబెంచి దాకున్నచో
సకలానంద విలాసమూర్తి వనుటల్ ♦ సత్యంబుగాదంచు నే
ప్రకటింతున్ జగమందు నన్ను నెడ లా ♦ భంబుండ దామీఁద దా
చక; మున్ముందుగఁ జెప్పుచుంటిని హేమ ♦ శా! చంద్ర॥ 58

మ॥ ఎఱుఁగన్ జాలక పుణ్యపాపముల నా ♦ యిష్టానుసారంబుగా
దురహంకారత వాఁగుచుంటి నతిగా ♦ దోర్విహ్యుండనై నైతి నా
పరుషోక్తుల్ దలపోయకుండ దయ నా ♦ పైనుంచుమా; పుత్రునిఁ
బెరిమన్ జూచెడు దండ్రిరీతి సుగుణా ♦ ధీ! చంద్ర॥ 59

మ॥ నినుదూషింపఁగనేల కర్మఫలము ♦ లేఁ బట్టి బాధించుటన్
నను రక్షింపఁ దలంపవైతివిటు ల ♦ న్యా! కాసిచో; నాపయిన్
గనరన్ జెందవు నేనెఱుంగుగనుగ ♦ కర్మానుసారంబుగా
జనుగా బుద్ధియు నేర్పుకైన జగదీ ♦ శా! చంద్ర॥ 60

మ॥ నిను సద్భక్తి సదా స్మరించుచును ని ♦ న్నే నమ్మి నాతండ్రిగా
జను నాకెంతయు నిన్నుదూఱుతలఁపే ♦ చందాన లేకెత్తుటన్
గన నా కర్మఫలంబు చేతనె సుమీ ♦ గాకున్నఁ బల్లెత్తుమా
టనఁగాఁ జాలుదునే తలంపవలెఁ గో యా ♦ ర్యా! చంద్ర॥ 61
73

మ॥ నిను దూషించిన పాపి నేనగుట మ ♦ న్నింపంగ నీ వాత్మలోఁ
గనలేకుండుట నైజమేయగును లో ♦ కంబందు నెందేని ది
ట్టిన దీవించుట లుండబో దయినఁ దా ♦ ఢీ) వానిఁ బాటించి వం
చనఁ గావించుట గూడదండ్రు గద; ఈ ♦ శా! చంద్ర॥ 62

మ॥ తనయుం డాగ్రహశీలుఁడై తొలుతయు ♦ క్తాయుక్తముల్ వీడి వం
చన కార్యంబులొనర్చి యాపయిని ప ♦ శ్చాత్తాపమున్ జెందినన్
ఘనులౌ దండ్రులు సైఁపఁబోక మది దీ ♦ ర్ఘక్రోధులై కినక, వా
సిని బోనాఁడుదురే? యటించ హితమా ♦ నే చంద్ర॥ 63

మ॥ అనుకూలంబుగఁ బెట్టువాఁడు తనవాఁ ♦ డైయుండు వోఁ బంక్తిలోఁ
దినువాఁ డెచ్చటఁ గూర్చున్న ఫలసి ♦ ద్ధిం బొందుచున్నన్ మా
టను దాసేప్సిత దాతవౌచుఁ బతిచో ♦ టన్నిండి నెల్లాద భో
క్తను నాకుండదె లోపమొందు ఖునదా ♦ తా! చంద్ర॥ 64

మ॥ ఇరువుల్ జూడఁగ వెండికొండయను పే ♦ రేగాని నీవెప్పుడున్
దిరుగన్ జూచుట వల్లకాటనుగదా ♦ దీనుండ వైనట్టు లా
వరుసన్ జూచినఁ దప్పనేరదిల పైఁ ♦ బ్రారబ్ధ కర్మంబనే
చరితార్థంబు యథార్థమయ్యెఁ బరమే ♦ శా! చంద్ర॥ 65

మ॥ ధనదుం డర్మిలిఁ గూర్మిమిత్రుఁ డయినన్ ♦ దౌర్భాగ్యచందంబుగా
నశనం బొక్క కపాలమందుఁ గద నీ ♦ వర్థింపఁగాఁ జూతు వం
దున స్పష్టంబగుచుండెఁ గాదె ఘన మి ♦ త్రుల్ గల్గినన్ బ్రాప్తి కిం
దున వ్యాఘాతము గల్గఁబోద నెడు నీ ♦ తుల్ చంద్ర॥ 66

శా॥ వీరశ్రేష్ఠ! అనామయా! శుభకరా! ♦ విశ్వప్రకాశాత్మకా!
పారావార గభీర! పుణ్యచరితా! ♦ పాపౌఘ విచ్ఛేదనా!
గౌరీ మానస చోర! భక్తవరదా! ♦ గంగామనోనాయకా!
కారుణ్యాకర! భోగిభూషణ! శుభాం ♦ గా! చంద్ర॥ 67

శా॥ ఓ కారుణ్యదయాంబుధీ; హరసఖా; ♦ ఓ దీనసంరక్షకా
ఓ కాలాంతక; ఓ జగత్త్రయగురూ; ♦ ఓ నిర్వికారప్రభో;
ఓ కాత్యాయనినాథ; దేవనుత శం ♦ భో! నన్ను రక్షింపఁగా
నీకన్నన్ మఱి దిక్కు లేదెచటఁ దం ♦ ద్రి! చంద్ర॥ 68

మ॥ అనఘా నామొఱ నీ చెవింబడుట లే ♦ దా? దని నారణ్య రో
దనముం జేయఁదలంచినావొ; చెవి చెం ♦ తం జేరెనే నాగు లిం
త నిరాశన్ గలిగింపఁ జూతువె సుహృ ♦ ద్భావంబు లేదాయెనా
ఘనవా ప్రీతిని జూపలేకను పరా ♦ కా; చంద్ర॥ 69

మ॥ కన నీవాహన మెద్దు; నీ సతిది వ్యా ♦ ఘ్రంబౌట నవ్వాని కా
ప్పిన నైజాంతర మత్సరంబునన యే ♦ వేళన్ విరోధించునో
యను భ్రాంతిన్ గని పెట్టి యుండుటను దా ♦ నాభీష్టముల్ దీర్చు కా
ర్య నిరూఢిన్ మఱపొందినావ; గుణ ఘ ♦ న్యా! చంద్ర॥ 70

మ॥ శివపంచాక్షరి ఘోరపాతకములన్ ♦ జెండాడుటన్ జేసి; నే
శివ; శంభో; గిరిజాపతీ: హరహరా ♦ శ్రీపుష్పశైలేశ్వరా
భవబంధా; యని పిల్చుచుండెదను లో ♦ సంబెందు రాకుండఁగా
వవె; రావే; కృపజూడవే; శుభము లీ ♦ వా? చంద్ర॥ 71

మ॥ తలిదండ్రాదుల క్రూరమౌచు విషముం ♦ ద్రావింపఁగాఁ ద్రాగు బి
డ్డలనుం జూచియుఁ గూడదంచుఁ బరుల ♦ ప్రేంబోత్తురే ధాత్రిలోఁ
గలుషంబూనియు నీవె నాపయినటుల్ ♦ గాంర్యంబు జూపించుచోఁ
గలదే? నాకు శరణ్యమెంగానః; శుభాం ♦ నా! చంద్ర॥ 72

శా॥ కామక్రోధ మదాదులం గలుగ లో ♦ నింబుంకు దీక్షాగతిన్
శ్రీమద్దివ్య సుభాంఘ్రి యుగ్మముల సం ♦ సేవించుచో ప్రీతి, నీ
వే మోక్షంబిడుచుండఁగా భయమింకే ♦ ది; నాకు! నేనేటికో
స్వామీ! యన్యులఁ గోరఁగానలెమరా ♦ శక్, చంద్ర॥ 73

మ॥ నిరతంబేదినొ చెప్పరాని వ్యథచే ♦ నిందించి నాచిత్తముల్
దయోకుంటిని స్వప్నకాలమునయుక్ ♦ ధ్యానింపఁగా నాకు నా
కర్ణేన్ జేయుట, నిళిలాసనములో? నా ♦ కర్మంబా? యేమైన, నీ
మహిగుం జేరితిఁ బోవఁదప్పుగ మహా ♦ త్మా! చంద్ర॥ 74

మ॥ ఎఱుఁగం జాలక యెట్టిపాపముగలదో ♦ యొప్పుట్టి నన్ను విం
త రహస్యంబున మూషకాకారముగఁ బరనిం ♦ దన్ జేయుచున్ సర్వదా
తిరుగన్ జూచెడి మానవాధముల శ ♦ క్తిన్ జూడగా నల్పమై
స్థిరసంసిద్ధినిఁ బొందనేరనుగదా ♦ శ్రీ చంద్ర॥ 75

మ॥ అరయన్ సజ్జననింద, దుర్వ్యసనము సా ♦ ఖ్యంబుల్ నగందోచి నే
ర్పరినై యాత్మ నుపన్యసించిన మహా ♦ భద్రంబు సంసిద్ధిచే
కుడు, గాదే విషమానుషక్తుఁడయి లో ♦ కుల్ మెచ్చ జాడెంబు ల
క్ష్యరహింపఁదేఁ బొందిన మాకిన్ నొందునాకొ? భ ♦ వ్యా! చంద్ర॥ 76

మ॥ పరగన్ భక్తజనప్రియమ్ము లొనగూ ♦ ర్పంజాలు కారుణ్య సం
భరితాత్ముండవు, నీవుగాన; హితమౌ ♦ ప్పన్ భక్తి సేవింప ని
ష్ఠురభావంబున నేలగన్గొనద వీ ♦ సుంబూని నామీఁద నిం
త రసాభాసమొనర్పఁగాఁ దగునె? త్రా ♦ తా! చంద్ర॥ 77

మ॥ నరకంబొక్కటి యున్నదంచువిని లో ♦ నన్ జంకుచున్నాఁడ నీ
వఱకామాట నెఱుంగకే మొరటునై ♦ పాపంబులెన్నెన్నొ దు
ర్భరముల్ జేసితి నేఁడు నేఁగొలుతు నీ ♦ పాదాంబుజద్వంద్వమీ
వరయంబోక గతంబు సాయపడుమ ♦ య్యా! చంద్ర॥ 78

మ॥ భవబంధార్తిశమాఖ్య మంత్రమిది ష ♦ డ్వర్గాదికాఖిల శా
త్రవ నిర్మూలన రాజమంత్ర; మతివే ♦ దాంతోక్త సంపూర్ణ వై
భవ మంత్రమ్ము; దురాశచేఁ బొడమ తా ♦ పంబార్చుమంత్రంబిలన్
"శివపంచాక్షరి" బీజమంత్రము; గదా! ♦ శ్రీచంద్ర॥ 79

మ॥ ఎఱుకన్ బాసి విశేషపాపములనే ♦ నేప్రొద్దుఁగావించి, శం
కర బుద్ధిన్ జరియించుచుంటిఁ దుదిరా ♦ కాలుండు నాకట్టి దు
ర్భర కష్టంబుల గూర్చునో యనుచు నీ ♦ పాలైతి; రక్షింప, నె
వ్వరుఁగారంచుఁ బరాకుఁజేయకుము దే ♦ వా! చంద్ర॥ 80

మ॥ పరతృష్ణాపరతంత్రమై; చపలమై ♦ భాసిల్లు నీదేహమన్
బురవీధిన్ జరియించుచుండ, నట పా ♦ పుల్ లోకవిద్రోహులా
గ్గురుచోరుల్ నడయాడుచుందు; రెపుడా ♦ క్రూరాత్ములంద్రుంచి నీ
మరుగున్ జొచ్చు విధంబుఁజూపు: పరమా ♦ త్మా! చంద్ర॥ 81

శా॥ కామక్రోధమదాది దుష్టవిమతుల్ ♦ కాలూన నాధారమా
కౌమారంబున; నీషణత్రయములున్ ♦ గాయంబుబాధించుటన్
సామాన్యుల్ భవదీయదాస్య; మకటా ♦ సల్పంగలేరెవ్విధిన్
స్వామీ? ముక్తికిదారియేది? పరమే ♦ శా! చంద్ర॥ 82

మ॥ మరి వార్ధక్యము సర్వకార్యములకున్ ♦ మార్గావరోధంబుగా
భరమై శక్తి నడంచివేయుట; నయో ♦ బాల్యాలికం బెర్వడన్
సరసంబౌగతిం దోఁచకుండుటను ని ♦ చ్చల్ నీదుదాస్యంబు, నే
వ్వరుఁ గావింపఁగ లేరు; నిక్కముగ; శ్రీ ♦ హా! చంద్ర। 83

మ, కనుచో నిక్కము బాల్య యౌవనము ♦ కౌమార వార్ధక్యముల్
మనుజశ్రేణికి మాయచుట్టములుగా ♦ మాత్సర్యభావంబుతో
ననయంబుల్ జనుచుంట; నేర్పునను నీ ♦ ధ్యానంబు గావింప నె
వ్వనికిన్ శక్యము? నివచెప్పు? ఘనభా ♦ హా! చంద్ర॥ 84

మ॥ స్థిరచిత్తంబున నొక్కచోటికి వడిన్ ♦ జేరంగ నూహించుచో
నట, సంకల్పవిహీన చిత్తమునఁ బో ♦ వన్ జూచు చందంబుగా
సరసామోదక మోక్షసాధకక్రియా ♦ సావంద్యమై యుండు; నె
వ్వరి; కేలాటి గుణాలుండవుగ; దే ♦ వా! చంద్ర॥ 85

మ॥ అరయంగా విషముల్ గ్రహింప నిక ♦ హంబే చెముల్ గాని;
స్మర సుకోర్మహా దురాభిలాష యును ♦ శ్రీ రంజా విషంబానుచో
జెలుచున్ గాదే; సహస్రజన్మముల; నా ♦ జీవాత్మునిం గాన నా
దరిః నా వాంఛలఁ జేరనీయకుము, మనం ♦ తా! చంద్ర॥ 86

మ ఎఱుఁగన్ జాలిన సి విలాసనములు, నా ♦ శేషాంతికక్ శక్తి కై
బలపూర్ణాత్మకులౌచు సంతసముఁ జూ ♦ పన్ బోక సౌఖ్యంబులన్
దురపిల్లంగను బోకఁ గష్టదశ నం ♦ దున్ బూర్ణ వైరాగ్య స
ద్గరిమన్ బూనెద; కట్టి సిద్ధి; నిడరా ♦ దా! చంద్ర॥ 87

మ। నినుఁ బూజింపఁగ నిన్నుఁ జూడఁగను, నీ ♦ నిత్యప్రభావంబు వ
ర్ణనసేయంగను, గేశవాదులకు నై ♦ నన్ జేతగాదన్న, నా
కనువౌనే? కుజనుండ, ఘోరదురహం ♦ కారుండనై యుంటఁ గా
దనఁగాఁ బోక; భరింపఁ దప్ప దనఘా ♦ త్మా! చంద్ర॥ 88

మ॥ తరుణీ పుత్త్ర హితాది బాంధవ బృహ ♦ ద్భారంబుచే డస్సి, య
స్థిర దేహేంద్రియ భోగజాలయుత వా ♦ ర్ధిన్ దాటఁగా యోగ్యమౌ
తరణిన్ గానని వాని; కల్లెడ భవ ♦ త్పాదాబ్జ సంసేవనా
స్మరణంబే; శరణంబు గాదె? పరమే ♦ శా! చంద్ర॥ 89

శా॥ ప్రాతస్స్నానము సేయలేను విధిగా ♦ భస్మంబుఁ బూయంగ నా
చేతన్ గాదు; "షడక్షరీజపముచే" ♦ సిద్ధింగనన్ లేను. సం
ప్రీతిన్ విప్రజనాళికన్నము నే ♦ బెట్టంగలే, నెట్లు స
న్నాతుల్ జేతువొ? నీకు దాసుఁడనుఁడను. శం ♦ భో! చంద్ర॥ 90

మ॥ హార (శ్రీ) పుష్పగిరీశ సద్గుణగణా ♦ త్మా! పార్వతీనాథ! శం
కర! శంభో! మదనాంతకా! సుభకరా! ♦ గౌరీపతీ భక్త చే
కుర, ఈనా "కవితాకుమారికను" ని ♦ కున్ గూర్చుచున్నాఁడ, స
త్కరుణన్ జూచి తరింపఁజేయుమిఁక? త్రా ♦ తా! చంద్ర॥ 91

స్ర॥ నీ యాధిక్యము నెంచి యుక్తముగ ని ♦ కీయంగఁ గట్నంబు తే
దాయెన్; చేతను చిల్లిగవ్వయును; రా ♦ ద్ధాంతంబుఁ గావింపకే
వేయూర్లట్టుల నెంచి తృప్తిఁబడుమన్ ♦ విశ్వాసపాత్త్రంబుగా
నా, యీ, గూర్చిన పద్యరత్నములఁ గొ ♦ న్మా! చంద్ర॥ 92

మ॥ ధనమం దాశయులేని నారచట. యా ♦ ధార్థ్యంబుగా నుండ, రం
జన, నల్లుండ్రకు నెంతగా నిడిన. సం ♦ తోషింపఁగాఁబోవ రై
నను, నీ యోగ్యత సర్వసమ్మతము గా ♦ నన్ మెచ్చి వాశక్తి వం
చన గావింపక, యిచ్చెదా నిఁక నను మీ ♦ శా! చంద్ర॥ 93

మ॥ అనఘా? నా రచియించు పద్యములు లో ♦ కాచారమున్ మానలే
కను గల్పించినవాను, నీకివియు లె ♦ క్కా! వాసమే వొంకికొం
డను; మిత్త్రింపఁ గుబేరుఁడోటు దయ గే ♦ డన్ గల్గఁగాఁబోవ దై
నను, నామూచ్చటకిచ్చుమంటి ఘనమ లె ♦ న్నన్ చంద్ర॥ 94

మ॥ అనుకూలంబుగ నుండఁబో దితని వి ♦ ద్యాభ్యాసంబంచు; సుంతైన నీ
వనుమానింపకు, నా యభాగ్యమున దే ♦ వా నీకసంతృప్తి దోఁ
చినఁ దోఁపంగనువచ్చుఁగాని సతికిం ♦ జిత్తంబు నీమీఁద ని
ల్చెను, నీ కద్దియ గాదె ముఖ్యమరయన్ ♦ శ్రీ చంద్ర॥ 95

శా॥ పాపవ్రాతభరంబు నీవొకటి నా ♦ పైనుంచి కోపింప, నే
వ్యాపారంబును జేయలేఁగఁగద! నీ ♦ యాజ్ఞల్ వృథాబుచ్చి, నా
పాపం బేమిటొ నే నెఱుంగనిఁక స ♦ న్పాలింపరాకున్న, నా
తాపం బెట్టులడంగు నేదిగతి, త్రా ♦ తా! చంద్ర॥ 96

మ॥ ఇఁక నీకంత మనంబు దాచిన విషం ♦ బె పెట్ట నూహింతువో
ప్రకటంబౌ జడలందుఁ గంగ సుధ నేఁ ♦ దాస్త్రవం గృపఁ జూపుదో
యకటా! నీదయ యంటి నీకయిన చా ♦ యం జేయరమ్మంటి, నిం
తకు నీపాదముఁ బట్టుకొంటిఁ గద; నా ♦ న్నా! చంద్ర॥ 97

శా॥ పొత్తంబొక్కటి యచ్చువేసి బుధ స ♦ మ్మోదంబు నొందింపఁగా
జిత్తంబందునఁ గోర్కెయుద్భవిలినన్ ♦ సిద్ధింపకిన్నాళ్లు కా
యత్తంబొందఁగఁ జేసి; తీరచన, నా ♦ యత్నంబు సిద్ధించె కిం
చిత్తైనన్ సుదినంబు నేఁడు; గుణరా ♦ శీ! చంద్ర॥ 98

మ॥ కుదురా హూణశకాది వత్సరముల్ ♦ గూర్పంగ నీనాఁటికొ
పదియున్ దొమ్మిదివందలున్ గడువఁగాఁ ♦ బై బెచ్చుగానున్న ము
ప్పదియున్ దొమ్మిది వత్సరంబునకు నొ ♦ ప్పన్ గృష్ణపక్షంబునన్
దశమియన్ బూర్తియొనర్చితీరచన, త్రా ♦ తా! చంద్ర॥ 99

మ॥ వర శ్రీశంకరమంచి వంశజుఁడ నా ♦ పస్తంబసూత్రుండ, ను
ర్వర నాత్రేయసగోత్రసంభవుఁడ, స ♦ ర్వాసారాట్పురస్థుండ, కా
వ్య గసజ్ఞుండను, "రామకృష్ణకవి" నా ♦ మాంకుండ, నీపేరిటన్
బరమప్రీతిని జెప్ప నీకృతిని నో ♦ మ్మా! చంద్ర॥ 100